# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

సర్క్యులర్ నెం.20/2019 తేది.03-05-2019

కామ్రేడ్స్,

## *మే డే ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు*

మే డేను ప్రపంచ కార్మిక దినముగా పరిగణిస్తారు. మొదట్లో కొన్ని దేశాలలో మేడేను జరుపుకున్నారు. ప్రస్తుతము అన్ని దేశాలలో మేడేను జరుపుకుంటున్నారు. ఇది పండుగ రోజు కాదు. మరియు సెలవు దినముగా పరిగణించరాదు. ఆత్మ బలిదాన దినముగా గుర్తించాలి. కార్మికులను వెట్టి చాకిరీ, బానిసత్వ శృంకాల నుండి బయటకు తెచ్చిన దినంగా గుర్తించాలి. కార్మికులు రోజుకు 8 గంటలు పని చేయాలని, వారికి సంఘములో మనిషిగా గుర్తింపు తెచ్చిన దినంగా చూడాలి. రోజుకు 10 నుండి 16 గంటలు పని చేస్తు అలసిపోయి, పని చేస్తున్న ప్రదేశములోనే చాలా మంది కార్మికులు మరణించారు. 1860 ప్రాంతంలో అమెరికాలో ఇది చాలా చర్చనీయంగా మారింది. మేధావులు, కార్మిక శ్రేయేభిలాషులు 8 గంటలు పని దినము గూర్చి పెద్ద ఎత్తున ప్రచారము చేశారు. దాని ఫలితంగా 1886లో కార్మికులు "షికాగో" పట్టణములో పెద్ద ఎత్తున ప్రశాంత ప్రదర్శనను జరిపారు. అది గిట్టని ప్రభుత్వం మరియు బడాపెట్టుబడిదారులు కార్మికులపై అమానుషంగా కాల్పులు జరిపారు. వేలాది మంది కార్మికులు తమ ప్రాణాలను కోల్పోయారు. అది నిశ్శబ్ధ విప్లవంలాగా మారింది. 3 లక్షల మంది కార్మికులు తాము పని చేస్తున్న సంస్థల నుండి రోడ్ల పైకి వచ్చి తమ నిరసనను వ్యక్తం చేశారు. దాని తర్వాత 1889 ప్రాంతంలో ఒక సమావేశము జరిగింది. దానిలో చేసిన తీర్మానము ప్రకారము మే 1 తేదీని కార్మిక దినముగా పరిగణించాలని నిర్ణయించారు. ఆ రోజు నుండి ఈ రోజు వరకు మే ఫస్ట్ ను ప్రపంచ కార్మిక దినంగా గుర్తించి, ఆ రోజు నుండి మేడే జరుపుకుంటున్నాము. భారత దేశంలో మేడేను 1923 నుండి జరుపుకుంటున్నాము.

మేడే స్ఫూర్తితోనే మనం బి.ఎస్.ఎన్.ఎల్.లో పని చేస్తున్నాము. మన హక్కులను కాపాడుకొనుటకు మరియు కంపెనీని కాపాడుకుంటు చాలా పోరాటాలు చేస్తున్నాము. పోరాట ఫలితంతో ముఖ్యంగా డాట్ / బి.ఎస్.ఎన్.ఎల్.లో పనిచేస్తున్న లక్ష మందికి పైగా కార్మికులను రెగ్యులర్ చేయించుకున్నాము. దానిలో ఆయాలు, పార్ట్టైం వారు కూడ యున్నారు. దీనిని సాధించుటకు పోరా[redacted]డిన కా॥ ఒ.పి. గుప్తా, కా॥ చంద్రశేఖర్‌లను మరువలేము. వారికి విప్లవాభివందనములు.

పోరాటాలు ఎప్పుడూ వృధాకావు, పోరాటాలు చేయని వారు పిరికి మందు నూరి పోస్తుంటారు. కావున మనము మన జాగ్రత్తలో ఉంటే మంచిది.

2. ప్రస్తుతం బి.ఎస్.ఎన్.ఎల్.లో జరుగుతున్న / నెలకొన్న పరిస్థితులు మీ కందరికి తెలుసు ఎందుకంటే ఈ మధ్యలో వార్త పత్రికలలో బి.ఎస్.ఎన్.ఎల్. గూర్చి చాలా విషయాలు ప్రచురితమవుతున్నవి. కొన్ని అనుకూలంగా యున్న ఎక్కువ మోతాదులో వ్యతిరేకముగా వస్తు ఉద్యోగులను కలవరపరుస్తున్నవి. దానికి తోడు వట్సఫ్ యూనివర్సిటిలో మాత్రము పనికి వచ్చే విషయాలకన్న పనికి రానివి ఎక్కువగా రావటంతో ఉద్యోగులు కన్‌ఫ్యూజనలో పడ్డారు. మరి మూడు రోజుల సమ్మె తర్వాత చాలా ప్రశ్నలు వస్తున్నవి. థర్డ్ పి.ఆర్.సి. వస్తుందా? రాదా? (2) వి.ఆర్.ఎస్. పరిస్థితి ఏమిటి? (3) ఉద్యోగుల వయస్సు తగ్గించుట నిజమా? కాదా? (4)4జి స్పెక్ట్రమ్ బి.ఎస్.ఎన్.ఎల్.కు వస్తుందా? రాదా? (5) పెన్షన్ రివిజన్ పరిస్థితి ఏమిటి (6) అన్నిటికంటే ముఖ్యంగా జీతాలు జూన్ తర్వాత పరిస్థితి ఏమిటి? (6) పెన్షన్ కంట్రిబ్యూషన్ యాక్చువల్ బేసెక్ పే మీద ఎప్పుడు వస్తుంది. ఇలా ఎన్నో ప్రశ్నలు సభ్యులు అడుగుచున్నారు. దానిని తప్పని నేను అనను, కానీ వాస్తవ పరిస్థితులను గుర్తించాలని కోరుచున్నాను. దీనికి అవగాహన చాలా అవసరము.

బి.ఎస్.ఎన్.ఎల్.లో ఆర్థిక ఇబ్బందులున్నవనేది కొంత వరకే నిజం. రెవెన్యూ తగ్గినప్పుడు ఇటువంటి పరిస్థితి వస్తుంది. అది వాస్తవము కానీ, జీతాలు ఇచ్చుట వలన నష్టాలు వస్తున్నాయనడం తప్పు కావాలని ఉద్యోగులను ఆందోళనకు గురి చేస్తున్నారు. దాని కొరకే "వి.ఆర్.ఎస్"ను తెరపైకి తెచ్చారు. బి.ఎస్.ఎన్.ఎల్.లో వి.ఆర్. యున్నది. కానీ "వి.ఆర్.ఎస్." ఇవ్వాలంటే డబ్బులు కావాలి. ఆ డబ్బులు ఎలా వస్తాయనేది చెప్పకుండా, కంపెనీ నష్టాలలో యున్నదని, రిటైర్‌మెంట్ వయస్సు తగ్గించేస్తామని ఎందుకు చెప్పుతున్నారో అంతు బట్టటం లేదు. ఒక వేళ అది నిజమైతే యూనియన్‌లతో ఎందుకు చర్చించుట లేదు? దీనిని అడ్డు పెట్టుకొని 3వ పి.ఆర్.సి.ని కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టాలనే ఆలోచన మంచిది కాదు. కానీ యూనియన్లు మరచి పోయారనుట అబద్ధము. దీనికి కార్పోరేట్ అధికారులే కావాలని ఏదో సాకులు చెప్పుతు తాత్సారము చేస్తురనేది వాస్తవము. దేశంలో నెలకొన్న రాజకీయ పరిణామాలు కూడా ఒక కారణము. ఈ విషయంలో బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్/ డాట్ అధికారుల మధ్య మనము మోసగించబడ్డామనేది నా అభిప్రాయము. పై విషయాలు మరుగున పడలేదని 05-04-2019న **"ఛలో సంచార్ భవన్"** కార్యక్రమము విజయవంతం చేశాము.

మే 23 తర్వాత ఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందో చూడాలి. ప్రభుత్వము ఏర్పడగానే 3వ పి.ఆర్.సి. (స్కేల్స్‌పై ఏకాభిప్రాయము యున్నది), పై చర్చలు మొదలు పెడతారు. "వి.ఆర్.ఎస్."ను అమలు పరచాలంటే ఉద్యోగ సంఘాలతో మాట్లాడాలి. పదవీవిరమణ వయస్సు తగ్గించుటపై మనము రాజీపడం. పెన్షన్ రివిజన్, పెన్షన్ కంట్రిబ్యూషన్ ఆన్ ఆక్చువల్ బేసిక్ మొదలగు విషయాలపై మనము అనుకున్నంత అభివృద్ధి లేదు వాస్తవం. ఎన్.ఎఫ్.టి.సి.కి బాధ్యత యుంది. అందరిని కలుపుకొని బి.ఎస్.ఎన్.ఎల్. యొక్క రివైవల్ ప్లాన్ గూర్చి సహకరించటానికి అన్ని వేళల సిద్ధంగా యున్నాము. బాధ్యత లేని వారు చెప్పిన విషయాలపై మనం తొందరపడి నిర్ణయాలు తీసుకోరాదు. ఇవి ఓట్ బ్యాంక్ రాజకీయాలు కావు. బి.ఎస్.ఎన్.ఎల్. ను కాపాడుట / కార్మికులను కాపాడుదామని మేడే సందర్భముగా ప్రతిన చేద్దాం. అందోళనలు చేస్తున్నప్పుడు నో వర్క్ - నో పే ఉంటుంది. దీనిని గోరంతలు కొండంతలు చేసేవారు ఎవరంటే అందోళనలు చేయనివారే ఎక్కువగా యుంటారని గుర్తించాలి.

3. మన యూనియన్ విస్తృత జాతీయ కార్యవర్గ సమావేశములు తేది. 08-06-2019 నుండి 10-06-2019 వరకు మైసూర్ పట్టణము (కర్నాటక)లో జరుగును. దీనికి జిల్లా కార్యదర్శులు హాజరుకావాలి. ముందుగానే టిక్కెట్లు రిజర్వు చేసుకోవాలి. డేలీగేట్ ఫీ రూ. 1200/-లు గా యుంటుంది.

4. టి.ఓ.ఎ. నుండి సీనియర్ టి.ఓ.ఎకు జరిగిన పరీక్షల్లో ఇద్దరు అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు. వారికి శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను.

5. తేది. 05-04-2019 న ఢిల్లీలో **"సంచార్ భన్ మార్చ్"** జరిగింది. దానిలో అన్ని రాష్ట్రాల నుండి అన్ని యూనియన్/ అసోసియేషన్ వారు హాజరై జయప్రదం చేశారు. వారందరికి విప్లవాభివందనములు తెలియజేస్తున్నాను. మన రాష్ట్రము నుండి సర్కిల్ కార్యదర్శితో పాటు కా॥ వి.కె. ముత్తు, జిల్లా కార్యదర్శి, ఆల్ ఇండియా ఆహ్వానితులు హాజరైనారు.

6. ట్రాన్స్‌ఫర్ పాలసీపై రెండు యూనియన్‌లతో చర్చలు జరిగినాయి. గత సంవత్సరము తీసుకున్న నిర్ణయాలలో మార్పు లేదు. ముఖ్యంగా తెలంగాణాలో 242 ఎక్స్చెంజీలు క్లోజ్ అయినవి. వాటిలో పని చేస్తున్న వారికి ఏ డ్యూటీలు ఇవ్వాలి రెండోది ఆదాయం తక్కువ యున్న సి.ఎస్.సి.లను ఎలా నడిపించాలనే దానిపై మాత్రము చర్చ జరిగింది. నిర్ణయాలు తీసుకున్నారు. హైదరాబాద్‌లో 13 లక్షల ఆదాయము వస్తున్న భాగ్యనగర్ సి.ఎస్.సిని ఏక పక్షంగా మూసివేసే విధానాన్ని ఖండించడం జరిగింది. తిరిగి దానిని తెరువాలని కూడా కోరాము. కారనాలు ఏమైనా మన బంగారు బాతును మనమే చంపుకుందామా! బి.ఎస్.ఎన్.ఎల్.ను దానిని నమ్మి పని చేస్తున్న కార్మికులను ఎవరు రక్షిస్తారు?

7. ఎన్.ఇ.-1 నుండి ఎన్.ఇ-3 స్కేల్‌లో వున్న 19 క్యాడర్లకు **"అటెండెంట్"**,డిజిగ్నేషన్ ఇవ్వాలనే దానిపై తేది. 26-04-2019న నిర్ణయం తీసుకున్నారు. ఇది మేనేజ్‌మెంట్ కమిటీకి వెళ్తుంది. వారు ఒప్పుకున్న తర్వాత ఉత్తర్వులు వస్తాయి.

8. బి.ఎస్.ఎన్.ఎల్.లో మెడికల్ పరిస్థితి రోజు రోజుకు జటిలంగా మారుతోంది. దానికి కారణం ఆర్థిక పరిస్థితి అని మేనేజ్‌మెంట్ చెప్పుచున్నది. అందు వలన గ్రూప్ టర్మ్ ఇన్స్‌రెన్స్‌పై చర్చలు మొదలైనాయి.

9. న్యూ ప్రమోషన్ పాలసీ పై చర్చలు ఇంకా ఒక కొలిక్కి రాలేదు. ఎన్.ఇ.పి.పి. కారణంగా ఉద్యోగులు చాలా నష్టాలకు గురౌతున్నారని కొత్త ప్రమోషన్ పాలసీపై చర్చలు తొందరగా పూర్తి చేయాలని కేంద్ర యూనియన్ నిబద్ధతతో ఉన్నది.

10. క్యాజువ్ మజ్దూర్‌లకు 7వ వేతన ఒప్పందం ప్రకారము వేజెస్ ఇవ్వాలనేదానిపై ఆర్డర్లు ఇస్తామన్న మేనేజ్‌మెంట్ ఇంత వరకు ఇవ్వక పోవడం విచారకరం. ఈ సమస్య తొందరగా పరిష్కారం కాగలదని ఆశిస్తున్నాము.

11, 2017-2018లలో ఉన్న ఖాళీలకు జె.ఇ. పరీక్ష ఆగస్టు నెలలో జరుపుతామని డైరెక్టర్ హెచ్.ఆర్. గారు తెలియజేశారు. అదే విధంగా టి.టి. పరీక్ష కూడా తొందలో జరుపుతామని చెప్పారు. ఈ రెండు పరీక్షలు ఆఫ్‌లైన్‌లో జరుగును.

12. కారుణ్య నియామకాలపై 3 సం॥ల బ్యాన్ వచ్చింది. 31-03-2018 నాటికి ఉన్న ఖాళీలకు హెచ్.పి.సి. జరిగితే నియామకాలు జరుగుతాయి. వాటిలో ఇంకా వేకెన్సీలు మిగిలియున్నచో వాటిని పూర్తి చేయుటకు బ్యాన్ ఆర్డర్ అడ్డు వస్తుంది. కానీ తెలంగాణ రాష్ట్రంలో దేశంలోని అన్ని రాష్ట్రాలకన్న ముందు మనము కారుణ్య నియామకాలపై ఆర్డర్లు ఇప్పించడం జరిగింది. బ్యాన్ ఉత్తర్వులపై కేంద్ర యూనియన్ సి.ఎం.డి. గారితో చర్చించడం జరిగింది.

13. టెక్నికల్ కారణాల వల్ల వాయిదాపడ్డ జె.టి.ఓ. ఎల్.ఐ.సి. పరీక్ష ఈ నెల 26-05-2019న జరుగునని తెలిసింది.

14. 8వ మెంబర్‌షిప్ వెరిఫికేషన్ వాయిదా వేయకూడదని సి.ఎం.డి. గారికి తెలియజేయడం జరిగింది. ముందు నిర్ణయించిన ప్రకారమే మెంబర్‌షిప్ వెరిఫికేషన్ జరగాలని డిమాండ్ చేయడం జరిగింది.

***విప్లవాభివందనములతో...***

సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.

**ఎన్.ఎఫ్.టి.ఇ. - జిందాబాద్ / కార్మికుల ఐక్యకత - వర్ధిల్లాలి / బి.ఎస్.ఎన్.ఎల్. లాంగ్ లీవ్**